# నా కథ వింటారా

గరిమెళ్ళ విశాలాక్షి

మార్గశిర మాసం. ఇంకా చీకట్లు పూర్తిగా విడిపోలేదు. హేమాంతాగమనానికి సూచనగా రాత్రంతా కురిసిన మంచు ఆకుల చివరి నుండి బొట్లుగా జారుతోంది. యూనివర్సిటీకి క్రిస్మస్ హాలీడేస్ ఇచ్చారు. ఇంకా పక్కమీంచి లేవాలనిపించక అలాగే బద్ధకంగా పడుకున్నాను. అమ్మ చదివే విష్ణు సహస్రం, కోవెల స్పీకర్స్‌లో నుండి వినిపించే తిరుప్పావై, చర్చి నుండి వినిపించే క్రైస్తవ భక్తి గీతాలు ఇవన్నీ కలగలిపి వాతావరణం అదోవిధమైన భక్తి భావం సంతరించుకుంది.



నిమ్మీ వచ్చింది అంటే ఊరుకోదు. అవును నిమ్మీ గురించి చెప్పలేదు కదూ? ఎల్కేజీ నుండి ఏమ్మేదాకా ఇద్దరం కలిసి చదువుకుంటున్నాం. మేం ఇద్దరం ఎంతమంచి స్నేహితులమో మా తండ్రులు అంతే మంచి స్నేహితులు ఆ స్నేహం తోటే మా రెండిళ్ళూ ఒకే కాంపౌండ్‌లో ఉన్నాయి. మతం ఎప్పుడూ మా స్నేహానికి అడ్డు రాలేదు.

"ఏంటమ్మాయి ఇంకా ఈ నిద్ర. లే లేచి మొహం కడుక్కో. అయినా ఆడపిల్లలు పొద్దు ఎక్కేదాకా పడుకోకూడదు. నీకు ఇదేం అలవాటు. అయితే రేపు ఇలా పెంచినందుకు మీ అత్తయ్య నా ప్రాణం తీస్తారు." అమ్మ మాటల్లో నేను పడుకోవడం కన్నా నా అత్తయ్య నన్నెక్కడ ఆడిపోసుకుంటారో అనే బాధే ఎక్కువగా ఉంది.

"రేపు అత్తారింట్లో ఎలా నెగ్గుకోస్తావో ఏమిటో" అమ్మ గొణుగుడు వినిపిస్తోంది.

"పిచ్చి అమ్మ" చిత్రం ఏమిటంటే ఆ అమ్మగురించి నేను జాలిపడతాను. నా గురించి అమ్మ జాలిపడుతుంది.

సుడిగాలిలా వచ్చింది నిమ్మీ. 'ఏయ్ జానీ! ఈ రోజు నుండి ముగ్గులు పెట్టే వంతు నీదే లేలే" అంటూ లేపేసింది.

ఇంక తప్పనిసరి అయి లేచి మొఖం కడుక్కుని ముగ్గు వేయసాగాను. నిమ్మీ పర్యవేక్షిస్తోంది. రంగులద్దడం పూర్తిచేసి నుదుట మీద పడే జుట్టు వెనక్కి తీసుకుంటూ ముగ్గుని అన్ని కోణాల్లోంచి చూస్తున్నాను. నిమ్మీ ఏదేదో చెప్తోంది. "జానీ రెండ్రోజుల్లో చర్చికి ఆర్.సి. యమ్. సిస్టర్స్ వస్తారు. అన్నట్లు లక్కీ డిప్ ఉంటుంది. డిన్నర్ కూడా అక్కడే."

దాని మాటలకి బ్రేక్ వేస్తూ నేను చూస్తున్న వైపు చూసింది. ఎప్పటినుండి చూస్తున్నాడో అతను ట్రాక్‌సూట్లో జేబులో చేతులుంచుకుని మా ఇద్దర్నీ మార్చి, మార్చి చూస్తున్నాడు. నేను లంగా, ఓణీలో ఉన్నాను. అది నైటీలో ఉంది.

"బ్యూటిఫుల్" ప్రశంసగా చూస్తూ అన్నాడు. నిర్మల రెలిటివ్ అయి ఉంటాడు. ఆ కాంప్లిమెంట్ నాకో, ముగ్గుకో అర్థం కాలేదు. అయినా ఇలాంటివాళ్ళని యూనివర్సిటీలో ఎంతమందిని చూడలేదు. ఇదే మా నిమ్మీ అయితే దాని పోనీటెయిల్ కుచ్చులా పట్టుకుని పైకి లేపి "నీలాంటి వాళ్ళని ఎంతమందిని చూశాను" అంటుంది. దాని డైలాగ్‌కి ఎప్పుడూ నాకు నవ్వొస్తుంది. దాన్ని ఎప్పుడైనా వెక్కిరించాలన్నా అదే డైలాగ్‌వాడతాను.

"జానీ ఇతను మా మామయ్య మౌళి. బి.యస్.ఎఫ్.లో పనిచేస్తున్నాడు. మా అమ్మ పోరగా, పోరగా ఈ క్రిస్మస్‌కి ఇక్కడికివచ్చాడు. అంది పరిచయం చేస్తూ.

"హలో" అన్నాడు.

నేనేం మాట్లాడకుండా లోపలికి వచ్చేశాను.

* * *

"అలికిడైతే చాలు ఆశతో నా కనులు వెదికేను నలుదిశలు అతడేమో అనుకొని" కళ్ళు మూసుకొని తన్మయంగా పాడుతున్నాను. నేను ఎప్పుడు శలవులకి వచ్చినా సుగుణాంటీ నా చేత పాడించుకుంటారు. భావగీతాలు. అన్నమయ్య కీర్తనలు ఏవైనాసరే.

"జానకీ నీ గొంతులో ఎంతో మాధుర్యం ఉంది. మంచి కంఠం ఆ దేముడు నీకిచ్చాడు" అని మెచ్చుకుంటారు. అంటీ రమ్మని పిలిస్తే ఆ మౌళి బజారుకెళ్ళాడని నిర్ధారించుకొని మరీ ఆంటీ వాళ్ళింటికి వెళ్ళాను.

ఆంటీ, అంకుల్, నిమ్మీ మైమరచి వింటున్నారు. ఏదో డిస్టర్‌బెన్స్ హఠాత్తుగా ఆపేశాను. అంతే! ఆనందిస్తూ ఆ మౌళి.

నేను సిగ్గుపడి గబగబా మా పోర్షన్‌లోకి వచ్చేశాను.

సుగుణాంటీ వెనకాల వాళ్ళ తమ్ముడ్ని కేకలు వేయడం వినిపిస్తోంది. మంచి రసపట్టులో పానకంలో పుడకలా వచ్చావు అంటూ. ఆ తరువాత నేనూ, నిమ్మీ ఎక్కడ కూర్చున్నా వెనకాలే తచ్చాడటం, ఏదో చెప్పాలని ప్రయత్నించడం ఇలాంటివి జరుగుతుండేవి.

* * *

ఈ రోజు ఒక తమాషా సంఘటన జరిగింది. ఒక అభ్యుదయ సంస్థవారు యూనివర్సిటీ అమ్మాయిలకి ఎలాంటి వ్యక్తిని వివాహం చేసుకోవాలనుకుంటున్నారు? అనే అంశం మీద డిబేట్ నిర్వహించారు. నిమ్మీ బలవంతం మీద అనుకోకుండా నేను పాల్గొనవలసి వచ్చింది. నేను పెళ్ళయినదాన్ని మళ్ళీ ఎలాంటి వ్యక్తిని చేసుకోవాలో అభిప్రాయం ఎలా చెప్తాను అని మొత్తుకుంటున్నా వినకుండా ఆ విషయం నీకు తెలుసు, నాకు తెలుసు. కానీ ఆ సంస్థవారికి తెలియదు కదా! అంటూ నన్ను ముందుకు తోసింది. అన్నట్లు మీకు చెప్పలేదు కదూ? నాకు బాల్య వివాహం జరిగింది. మా బామ్మ చావు బతుకుల్లో ఉందని నన్ను మా బావకే ఇచ్చి చేశారు. నా పెళ్ళయి పదేళ్లయినా మా బామ్మ నిక్షేపంలా వుంది. కానీ బావ మాత్రం నన్ను చదివించవలసిందేనని పట్టు పట్టాడు. ఫలితమే అమ్మ నాన్నకిష్టం లేకపోయినా నేను యూనివర్సిటీలో జాయిన్ అయ్యాను. తప్పని సరి అయినా 'నాకు దేశాన్ని కాపాడే సైనికుడి భార్యని అవ్వాలని ఉంది' అని మాట్లాడాను. దానికి ప్రైజ్ వచ్చినట్లుంది. ఆ సంస్థవారు గిఫ్ట్ కొరియర్లో ఇంటికి పంపారు. నేను పనుండి బ్యాంక్‌కి వెళ్ళాను. నిమ్మీ సంతకం చేసి తీసుకుంది ఏమిటేమిటని అడుగుతున్న వాళ్ళ మామయ్యకి ఈ సంగతి అంతా చెప్పింది. ఆ చెప్పేటప్పుడు ఏ విషయం మీద మాట్లాడేనో వాళ్ళమ్మకి, మా అమ్మకి తెలియకుండా జాగ్రత్త పడింది.

రాధాకృష్ణుల నిర్మల్ పెయింటింగ్ అది చూసి అమ్మ, నేను ఆంటీ, అంకుల్, నిమ్మీ అందరూ ఆనందించాము. అయితే నేను మాట్లాడిన అంశం మౌళిలో ఆశలు రేకెత్తిస్తున్నాయని గ్రహించలేకపోయాను.

## వి'చిత్ర' వ్యాఖ్య పోటీ ఫలితం - 50

మేము నిర్వహిస్తున్న వి'చిత్ర' వ్యాఖ్య పోటీలో మా ఊహకు మించి పాఠకులు పాల్గొని వ్యాఖ్యలు పంపారు. అందరికీ మా అభినందనలు. మాకు వచ్చిన (29-12-2004 సంచిక) వ్యాఖ్యలలో ఈ క్రింది వ్యాఖ్యను ఉత్తమంగా ఎన్నిక చేశాము.



**ఐశ్వర్య చిరునవ్వులే నా సంపదలంటున్న వివేక్**
**ఆమె చేత ఎలాగైన ఒ.కే చెప్పించడమే అతడి లక్**

పంపినవారు

**జనార్ధనరావ్, చెన్నై**

వీరికి ప్రియదత్త వారపత్రిక మూడు మాసాల పాటు అందజేస్తాము.

- ఎడిటర్

## అసాధారణ శక్తి



దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన ఈ రిపోర్టు చాలా ఆసక్తికరంగా ఉంది. అటవీశాఖ నిపుణుల అంచనా ప్రకారము హిందూ మహాసముద్రంలో ఉద్భవించిన 'సునామీ' తీవ్రంగా జన నష్టం కలిగించినప్పటికీ జంతు, పక్షి జాతుల మీద తన ప్రభావం చూపించలేదని. దీనికి తార్కాణంగా ఎక్కడా వీటి కళేబరాలు ఏవీ కనబడకపోవటం గురించి పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా శ్రీలంకలో 25,000కి పైగా జననష్టం కలిగినప్పటికీ ఒక్క ఏనుగు కళేబరం కూడా కనబడకపోవటం ఆశ్చర్యంగా ఉందని వారు చెబుతున్నారు. 'యాలా' నేషనల్ పార్కు నీట మునిగి జననష్టం కలిగినా ఒక్క జంతువు కూడా ఆపదలో చిక్కుకొనక పోవటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కుక్కలు అరవటం, పక్షులు వలస వెళ్ళటం లాంటి చర్యలు రాబోయే తుఫానులు, భూకంపాలు, అగ్నిపర్వతాలకు హెచ్చరిక అనే నమ్మకాలు ఉన్నప్పటికీ వీటికి శాస్త్రపరంగా ఆధారాలు లేవు. వీటి మీద నిబద్ధమైన పరిశోధనలు కూడా లేవు అంటున్నారు నిపుణులు. జంతువులు, ముఖ్యంగా పక్షులు రాబోయే ఆపదలు కనగొనగల శక్తి కలిగివున్నాయి అని చెబుతున్నారు క్లైవ్‌వాకర్. ఈయన ఆఫ్రికా దేశ అటవీజంతువుల ఎక్స్‌పర్ట్. జంతువులు వాసన, శబ్దము గ్రహించే శక్తి కలిగి ఉండటమే దీనికి కారణమని కూడా వీరు చెబుతున్నారు. రోమనులు గుడ్లగూబ కూతలను రాబోయే ప్రమాదాల సూచనగా గుర్తించే వారని అందరికీ తెలిసిందే. ఇంతకూ మనిషి జాతికన్నా జంతుజాతికి ప్రకృతిని పసికట్టే శక్తి ఉన్నదని తెలుస్తోంది కదూ!

**- వి.కె.మోహన్**

ఆ సాయంత్రం మేడ మీద కుండీల్లో మొక్కలకు నీళ్ళు పోద్దామని వెళ్ళాను. మొక్కలకు నీళ్ళు పోసి వెను తిరిగే సరికి స్టెయిర్‌కేస్ పిట్టగోడ మీద కూర్చుని ఉన్నాడు మౌళి.

"ఏంటండీ పార్టీ ఎప్పుడిస్తారు ప్రైజ్ గెల్చుకున్నారు కదా!" నవ్వుతూ అడిగాడు.

నేనేం మాట్లాడలేదు.

మా నిమ్మీ చెప్పింది మీకు కచ్ సరిహద్దులు చూడాలని ఉందట నిజమేనా?

"పిచ్చి మొహంది, కోతి మొహంది" అప్పుడెప్పుడో ఆ డిబేట్లో పార్టిసిపేట్ చేసినప్పుడు నిమ్మీతో సరదాగా మా బావతో పెళ్ళి కాకుంటే నేను తప్పకుండా సైనికుడిని వివాహం చేసుకుని ఉండేదాన్ని అని అన్నాను. అంతేకాక సోల్జర్స్ మీద ఉండే నా స్ట్రాంగ్ ఫీలింగ్స్ దానికి చెప్తే అదంతా వీడికి పూసగుచ్చినట్లు చెప్పేసినట్లుంది రాక్షసి .. పళ్ళు నూరుకున్నాను. నా మొహంలో ఫీలింగ్స్ గమనించకుండా సరిహద్దులు ఎలా వుంటాయో అక్కడి వాతావరణం యుద్ధ టాంక్‌ల హడావిడీ అంతా కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తున్నాడు.

నా పరిస్థితి ఎలా ఉందంటే పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లో సడెన్‌గా పెటీకోట్ బొందు లూజ్ అయినంత ఇబ్బందిగా ఉంది. పోనీ వెళిపోదామా అంటే స్టెయిర్‌కేస్‌కి అడ్డంగా వున్నాడు. నన్ను రక్షిస్తున్నట్లు అమ్మ పిలిచింది. 'ఒన్ మినిట్' అతనికి అవకాశం ఇవ్వకుండా గబగబా మేడ దిగిపోయాను.

* * *

చర్చి అంతా లైట్స్‌తో, బెలూన్స్‌తో డెకరేటివ్ పేపర్స్‌తో అలంకరించి ఉంది. ఎవరి ముఖంలో చూసినా ఆనందం తాండవిస్తోంది. ఉత్సాహం అంతా అక్కడే పోగుచేసినట్లుగా ఉంది. మధ్య మధ్యలో నిమ్మీ వచ్చి నన్ను లాక్కెళుతోంది. డిన్నర్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అమ్మ అయితే రాదు కానీ నన్ను వెళ్ళొద్దు అనదు. చిత్రంగా నిమ్మీ వాళ్ళ ఫామిలీ మా ఫ్యామిలీ ఎప్పుడూ వేరు వేరుగా భావించలేదు. నేను చర్చికి వచ్చినట్లే, నిమ్మీ నాతో గుడికి వస్తుంది.

నా ఆలోచనలను బ్రేక్ వేస్తూ మౌళి వచ్చి ఒక పాకెట్ ఇచ్చాడు.

"ఏంటండీ ఇది?" అడిగాను సీరియస్‌గా.

"లక్కీ డిప్" మీ పేరు మీద కట్టాను వచ్చింది. అదేంటో విప్పండి చూద్దాం. నవ్వుతూ అన్నాడు.

"చూడండీ! ఇలా అందరి దగ్గరా బహుమతులు తీసుకోవడం నాకు అలవాటు లేదు.!! నాకెందుకో అతని ప్రవర్తన అసహనంగా, ఇరిటేషన్‌గా అనిపిస్తోంది. బహుశా ఇలాంటి సంఘటనలు ఏనాడూ నా వైవాహిక జీవితంలో జరగలేదు కదా! మనసేమో గంతులు వేస్తోంది. సాంప్రదాయం నన్ను పట్టి వెనక్కి లాగుతోంది.

ఆ తరువాత నిమ్మీ పిలుస్తున్నా వినిపించుకోకుండా వచ్చేశాను. మౌళి వచ్చాడు. అతని మొహం పది లంఖణాలు చేసినట్లుగా ఉంది. నిమ్మీ అంతా చెప్పినట్లుంది.

ఎందుకొచ్చారు అన్నట్లుగా చూశాను. అతని చేతిలో లక్కీ డిప్ పాకెట్ ఉంది.

"ప్లీజ్ దయచేసి ఈ పాకెట్ తీసుకోండి. అయినా మీ కోసం కట్టింది. మీకే చెందాలి.

తీసుకుంటాను అన్నట్లు తల వూపాను. ఆ క్షణంలో ఎందుకో మౌళి ముఖం తీవ్రమైన ఆశాభంగం చెందినట్లుగా ఉంది. అతన్ని చూస్తే జాలేసింది. "ఇంకొక రిక్వెస్ట్ ఇదేమిటో మీ చేతుల్తో విప్పి చూస్తే..." అతని మాటలు పూర్తి కాకుండానే పాకెట్ పైన గిఫ్ట్ పేపర్ చింపి చూశాను. ఒక అందమైన అట్టపెట్టె పైన ఒక పాప ఫొటో కళ్ళు మాత్రమే కనపడేలా పూల గుత్తి పట్టుకుని ఉంది. క్రింద "వెన్ వియ్ డోంట్ సీ అయ్ టూ అయ్".. క్యాప్షన్ సగంలో ఆగింది.

వణుకుతున్న చేతుల్తో బాక్స్ మూత తెరవగానే ఒక అబ్బాయి, అమ్మాయి చేతికి కుక్కపిల్ల అందిస్తున్న ఫోటో ఫ్రేం ఉంది. క్రింద క్యాప్షన్ "దిసీజ్ టూ సీ" వాక్యం పూర్తి అయింది. "బాగుంది" అన్నాను.

"చాలా సంతోషం" ఈ లెటర్ మీరు తప్పుగా భావించకపోతే చదవండి. వెళ్ళొస్తాను. మరొక మాటకి అవకాశం లేకుండా లెటర్ టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు.

"నిశీనీలి కాగితాన వెన్నెల కిరణాలలో నేన్నీకు రాసే ప్రేమాక్షరాలు ఈ నక్షత్రాలు. అవి ప్రత్యూషంలో మంచుబిందువులై, నీ వాకిట ముగ్గుల్లో రంగులై, నీ గొంతులో వినిపించే పాటలై సాయం సంధ్యలో మసక చీకటిలో కలిసిపోతాయి. నిన్ను చూడనంతవరకు నిన్ను పోగొట్టుకున్నాను. చూశాక నన్ను పోగొట్టుకున్నాను. ఎన్ని సరదాల అగరొత్తులు వెలిగించుకున్నాను? ఎన్ని కాంక్షా శ్రీగంధాలందుకున్నాను అంటాడు తిలక్. తిలక్ భావుకత్వం లాంటి శరత్‌రాత్రి ఏటవాలు కిరణాలపై నిటారుగా నిలబడి వెన్నెల ఆస్వాదించడమే కదూ!

ప్రేమ మార్గశిర మాసపు చలి కుప్పగా పోస్తే, నిలువెత్తు నీవైతే సమీరమూ ఉంది తుషారమూ ఉంది నీ సామీప్యం తప్ప. అమ్మ

తరువాత నా ప్రేమ నా కాబోయే భార్య కోసమే దాచి ఉంచాను. నిన్ను చూడగానే భవిష్యత్ నా భార్యని నీలో దక్కించుకున్నాను. నీవు వివాహితవు అన్న ఆలోచనే నన్ను కోసేస్తోంది. నా దోసిట్లో ఉన్న ప్రేమ అంతా నీ దోసిట్లో పోశాను. ఖాళీ అయిన నా చేతుల్ని చూసుకుని అమితమైన ఆనందంతో కన్నీళ్ళు వస్తున్నాయి. రేపటి ప్రభాతంలో వచ్చే వాస్తవాన్ని అంగీకరించలేను. అందుకే వెళ్ళిపోతున్నాను. రాజస్థాన్ రమ్యకట్టడపు చెమ్కీలూ, వెన్నెల వెలుగుల్లో ఒళ్ళు ఝల్లుమనే తాజ్‌మహల్ పాలరాతి కట్టడపు సొగసులు అనుక్షణం నిన్నే గుర్తు చేస్తాయి. ఇంకెంత చెప్పాలని వున్నా ఏం చెప్పినా తక్కువే అవుతుంది, శెలవు తీసుకుంటున్నాను.

పైన సంభోధన కింద సంతకం రెండూ లేవు. అ లెటర్ చదివి మనసంతా శూన్యంగా అనిపించింది. నేను కోరుకునేదేదో పోగొట్టుకున్నట్లు అనిపించింది. నేను, నిమ్మీ మరలా తిరిగి హాస్టల్‌కి వచ్చేశాం. రెండు నెలల కాలం గడిచింది. నిమ్మీకి పెళ్ళి కుదిరింది.

❋ ❋ ❋

ఈ రోజు నా పుట్టిన రోజు. నాకెంతో ఇష్టమైన మల్లెపూలు నేను పుట్టిన నెలలోనే పూస్తాయి అని నేనంటే నిమ్మీ నీలాంటి అందమైన అమ్మాయి పుడుతుందని తెలిసే అవి ఈ నెలలోనే పూస్తాయోయ్ అంటుంది నవ్వుతూ. తలంటిపోసుకున్న జుట్టు చిక్కు తీసుకుంటున్నాను. నిమ్మీ తలుపు తీసుకుని లోపలికి వచ్చింది. "జానూ మీ నాన్నగారు ఫోన్ చేశారు. నిన్ను అర్జెంటుగా రమ్మన్నారు." ఎంతో మామూలుగా చెప్పడానికి ప్రయత్నిస్తోంది. నా గుండె ఆగినంతపనైంది. "బామ్మకేమైనా అయిందా?" ఆందోళనగా అడిగాను.

అవును మరి మా బామ్మంటే నాకెంతో ఇష్టం.

"అదేం లేదులే జానూ మా వాళ్ళు నేను సాయంత్రం కానీ రేపు కానీ వస్తాను. వెళ్ళగలవా?" అడిగింది.

❋ ❋ ❋

గేటు తీసుకుని లోపలికి వస్తూ పరిశీలనగా చూస్తున్నాను. రెండు పోర్షన్స్ చాలా నిశ్శబ్దంగా ఉన్నాయి. ఆ నిశ్శబ్దం ఎంతో భయపెడుతోంది. ఇంట్లో ఎప్పటిలా ముందు గదిలో బామ్మ మంచంపై కూర్చుంది. తనని చూడగానే మనసు కుదుటపడింది. లోపల్నుంచే వస్తున్న అమ్మ నన్ను చూడగానే "అమ్మా జానకీ ఆ దరిద్రుడు నిన్ను మోసం చేశాడే తల్లీ! నీ బ్రతుకు అన్యాయం అయిపోయిందే అమ్మా" నన్ను పట్టుకుని బావురుమంది.

చేతిలోని బాగ్ కిందైనా పెట్టలేదు. "ఏమైందమ్మా?" కంగారుగా అమ్మ భుజాలు పట్టుకుని కుదిపేశాను. నాన్న, బామ్మ తప్పు చేసినవాళ్ళలా తల దించుకుని కూర్చున్నారు.

ఈ గొడవకి సుగుణాంటీ, అంకుల్ బయటికి వచ్చారు. "ఏంటి అరుంధతమ్మగారూ మీ కేమైనా మతి పోయిందా? పిల్లనెందుకలా బెంబేలెత్తిస్తారు? అయినా ఇప్పుడేమైంది? అమ్మాయిని కాస్త స్థిమితపడనీయండి." మందలింపుగా అన్నారు.

నాన్న ఓ ఉత్తరం తెచ్చి నా చేతిలో పెట్టారు. అది నాకే అడ్రస్ చేస్తూ రాయబడింది. బావ దగ్గర్నుండీ దాని సారాంశం ఎప్పుడో చిన్నతనంలో జరిగిపోయిన పెళ్ళికి విలువ ఇవ్వనవసరం లేదనీ, చదువుకున్నావు కాబట్టి తెలివిగా వ్యవహరించమనీ తను చదువుకున్న అమ్మాయిని లవ్ మ్యారేజ్ చేసుకున్నాను కాబట్టి నువ్వు కూడా నీకు నచ్చిన అబ్బాయిని పెళ్ళి చేసుకోమని ఉంది. ఆ ఉత్తరం చదివాక మనసంతా మొద్దుబారిపోయింది. ఆనందం, విషాదం లాంటి

## విశ్వ మంగళ సంక్రాంతి లక్ష్మి!



విశ్వశాంతి ఉదయశ్రీ, కిరణాల్లో
పచ్చమావి తోరణాలు రెపరెపలాడ
ప్రకృతి సౌందర్యాల పసిడికాంతుల్లో
వస్తోంది "విశ్వమంగళ సంక్రాంతి లక్ష్మి!"

తెలుగు వెలుగు రంగ వల్లికలు తీర్చండి!
గుండె వాకిళ్ళకు మమతల దండలు
కట్టండి!!
శ్రీహరి భక్తి గీతాలు పాడే హరిదాసు-
అక్షయపాత్రను దోసిళ్ళ ధాన్యాలు
నింపండి!!
నెమలి కన్నుల తలపాగా కట్టి ఢమరుకం
మ్రోగ బుడబుక్కలవాడు "అంబ పలుకు
జగదంబ పలుకు" అనే వరాల పలుకు
పలికే బుడబుక్కల వానికి స్వాగతం
పలకండి!!

అల్లదిగో ప్రక్క డోళ్ళు ధ్వనింప-దాసరి
పాడే "సీతారాముల పెళ్ళి" పాటకు
ఆడుతూ-పెళ్ళికి "ఓ" అంటూ
తలూపుతూ
నాట్యమాడే బసవన్నకు ఆహ్వానం
పలకండి!!


"అల్లుళ్ళూ! అందరాని కోర్కెలు కోరి కోరి
దశమగ్రహాలు కాక - మంచి అల్లుళ్ళై
మెలగండి"
అత్తలూ! కోడళ్ళను కూతుర్లుగ
చూసుకోండి!"
అని పలికే బసవన్నకు "జేజేలు" కొట్టండి!!
అక్రమాలకు పాల్పడే అవినీతి బకాసురుల
భరతం పట్టే యువజనాళిని
అభినందించండి!
హీనుల దీనుల రైతన్నల నాదుకొనే
దయాశ్రీమంతులకు వందనాలు
చెల్లించండి!!

కుల మత వర్గ భేదాల ముళ్ళ పొదలు
కాల్చేసి,
"సమత-మమత-మానవత" చల్లని
పందిర్లో-
ప్రజలను-సుభిక్షంగా
పాలించే-ప్రజానేతలకు
దయా ప్రభువులకు- అభినందన
సుమాలు అందించండి!!

విశ్వానికి అహింసా సుధ పంచిన
బుద్ధుడు
పుట్టిన పుణ్యభూమిలో "కోళ్ళ పందేల-
క్రూర హింసలు" కూడదని ప్రబోధిస్తూ-
గ్రామ గ్రామాన "శాంతి పరిమళాలు"
చల్లండి!!

భారతావని శాంతి సౌభాగ్యాల తేజరిల్లగ
బాలలూ! భరతమాతకు
జయహారతులివ్వండి!
తెలుగుతల్లి- స్వర్ణ సస్యశ్యామల కాంతుల్లో
విరాజిల్లగ "హరిత స్వర్ణరంగవల్లులు"
తీర్చండి!!
ప్రతి ఇల్లూ "నిత్య
కళ్యాణం-పచ్చతోరణమై'
స్వర్ణ సంక్రాంతి చంద్రికల శోభిల్లగ
"శ్రీరస్తు! శుభమస్తు! సౌభాగ్యమస్తు!" అని
శుభాలు పలికే బసవన్నకు స్వాగతం
పలకండి!!

- కళ్యాణశ్రీ



## మళ్ళీ తెలుగులో...!

సొట్టబుగ్గల సుందరి ప్రీతిజింతా మళ్ళీ తెలుగు చిత్రంలో కనిపించబోతున్నట్లు బోగట్టా! ప్రభాస్ హీరోగా నిర్మిస్తున్న చిత్రం 'బద్రీనాథ్'లో అమ్మడిని బుక్ చేశారని వినికిడి. ప్రముఖ నిర్మాత కృష్ణంరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజకుమారుడు, ప్రేమంటే ఇదేరా చిత్రాల తర్వాత ఈ సొగసులాడి తెలుగుతెర మీద కనిపించడం ఇదే!

ఫీలింగ్స్ ఏమీ కలగలేదు. అలా రాయిలా ఉండిపోయాను.

అమ్మ, బామ్మనీ, నాన్ననీ, అత్తయ్యనీ కలగలిపి తిడుతోంది ఆంటీ ఊరుకోండి అంటున్నా వినకుండా.

అమ్మవైపే కన్నార్పకుండా చూస్తున్నాను.

చీకటితో లేచి, స్నానం చేసి, మడిగా తులసికోట చుట్టూ ప్రదక్షిణలు చేసుకుంటూ పూజలు చేస్తూ, ఎప్పుడూ నోటిలో విష్ణు సహస్రమో, లలితా సహస్రమో తప్ప ఏనాడూ పరుషంగా మాట్లాడని అమ్మ మేనత్త అడుగులకి మడుగులొత్తే అమ్మ ఈ రోజు కూతురి కాపురం కూలిపోయిందని తెలిశాక మంచితనం ముసుగు జారిపోయింది. చేతులూపుతూ, మెటికలు విరుస్తూ తిడుతున్న అమ్మని కొత్తగా చూస్తున్నాను.

"ఏంటే అలా దెయ్యం పట్టినట్టు చూస్తావు? ఇలా జరిగిందని మతిగానీ పోలేదు కదా?

మళ్ళీ ఏడుపు అందుకుంది. లేచి లోపలికి వెళ్ళిపోయాను.

❋ ❋ ❋

దక్షిణం వైపు సాగిపోతున్న కొంగలబారు కూర్చిన ముత్యాల హారంలా ఎవరి మెడనో అలంకరించడానికా అన్నట్లు సాగిపోతున్నాయి. మేడమీద వాలు కుర్చీలో ఒక్కర్తిని కూర్చున్నాను. అసలు ఎవరితోనూ మాట్లాడబుద్ధి కావడం లేదు.

వాక్‌మెన్‌లో వస్తున్న 'భిగి భిగి రాత్ మే ఫిర్ తుమ్ ఆవోనా' అద్నాన్‌సమి కంఠంలో విషాదం ప్రస్తుతం నా మానసిక పరిస్థితికి తగినట్లుగా ఉంది.

ఎన్నోసార్లు 'జగదాంబ సెంటర్'లో 'ఫుడ్ ఇన్' కార్నర్‌లో బావని, ఆ అమ్మాయినీ తను, నిమ్మీ చూశారు. ఎందుకో ఇలా జరుగుతుందేమో అనిపిచింది కూడా. బావ గురించి జ్ఞాపకాలు స్వీట్ మెమరీస్‌గా గుర్తు పెట్టుకునేవి ఒక్కటి కూడా లేవు. ఇలాంటి పరిస్థితిలో మౌళి గుర్తుకు రావటం ఆశ్చర్యం కాదేమో. ఆ రోజు అతను వెళ్ళిపోతున్నానని చెప్పడానికి వచ్చినప్పుడు "మిమ్మల్ని చూస్తే చాలా వండర్‌గా ఉంది. జానకిగారూ బాల్యవివాహం చేసుకుని దానికి కట్టుబడి అతని కోరిక మీద చదువు సాగిస్తూ అతని ఇష్టాలు, మీ ఇష్టాలుగా మార్చుకునే మీరు నిజంగా మీలాంటి అమ్మాయి నా భార్య అయితే నా జీవితమే ఆమె ముందు పరుస్తాను" ఎంతో భావోద్వేగంతో అన్నాడు. ఆ సమయంలో తన చిన్నమేనత్త కొడుకు పెళ్ళిలో జరిగిన సంఘటన గుర్తొచ్చింది. పెద్దత్తయ్య, చిన్నత్తయ్య ముచ్చటపడి వాళ్ళ నగలతో నన్ను అలంకరించి పట్టుచీర కట్టించి వెళ్ళి బావని పలకరించి రమ్మన్నారు. సహజంగా తను బిడియస్తురాలు. తప్పనిసరి అయి వెళ్ళి బావ ముందు భయం భయంగా నిల్చున్నాను. ఒకసారి కళ్ళెత్తి నన్ను చూసి ఫక్కున నవ్వాడు. "జానకీ ఏమిటా వేషం. మనూళ్ళో పండుగలకు గంగిరెద్దుని అలంకరిస్తారు చూడు అలా ఉన్నావు" అన్నాడు. ఆ హేళనకి మొహం అంతా ఎర్రబడిపోయింది. సిగ్గుతో ఎలాగో గొంతు పెగల్చుకుని "పెద్దత్తే ఇలా తయారుచేసింది" అన్నాను.

ఆ మాటలకి బావ సీరియస్‌గా "ఇలా మాట్లాడటానికి నీకు సిగ్గుగా లేదూ? చదువుకుంటున్నావు నీకు వ్యక్తిత్వం లేదా? అమ్మకోసమో నా కోసమో ఇలా తయారవడం ఊహు నాకిష్టం ఉండదు. నీ మనసుకి నచ్చినట్లు నువ్వుండు. నీ వ్యక్తిత్వం కాపాడుకో, ఎవరికోసమో అన్నట్లుండకు. నీ కోసం నువ్వుండు అన్నాడు.

ఆ దెబ్బతో మరెప్పుడూ బావని కలవాలని కానీ మాట్లాడాలని కానీ ప్రయత్నించలేదు. ఇద్దరు మగవాళ్ళు వాళ్ళ వేరు వేరు భావాలతో తనని ప్రభావితం చేశారు. తన జీవితంలో ప్రవేశించిన ఆ ఇద్దరు మగవాళ్ళనీ తన మనసు తనకి తెలియకుండానే కంపేర్ చేస్తోంది.

అడుగుల చప్పుడు విని కళ్ళు మూసుకున్న నేను అంకుల్‌ని చూసి లేచి సరిగా కూర్చున్నాను.

"లేవకు లేవకు కూర్చో" అన్నారు ఆయన పిట్టగోడ మీద కూర్చుంటూ.

"ఏంటంకుల్ నేను మేడ మీద నుండి దూకేస్తానేమో అని చూడమని అమ్మ మిమ్మల్ని పంపిందా?" నవ్వుతూ అడిగాను.

ఆయన నొచ్చుకున్నట్లు చూశారు.

"అది కాదమ్మా జానకీ! నీకు తెలుసుగా రేపు నిమ్మీ ఎంగేజ్‌మెంట్. అంతా బాగుంటే నువ్వు వచ్చేదానివి. నీకు చెప్పి వెళదామని. ధైర్యంగా ఉండమ్మా ఆ ప్రభువు నిన్ను కాపాడతాడు" అన్నారాయన నా తలపై చేయి వేసి.

నేనేం మాట్లాడకపోవడం చూసి 'వెళ్ళొస్తానమ్మా' అని మెట్లు దిగి వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళినట్లు క్రింద శబ్దం అయింది. అమ్మ వచ్చి వరండాలో లైట్ వేసింది.

"జానకీ ఏదో టెలిగ్రాం అట వచ్చి చూడు" అమ్మ కింద నుండి కేక పెట్టింది.

క్రిందకు వచ్చి టెలిగ్రాం సంతకం పెట్టి తీసుకున్నాను.

అంకుల్ వాళ్ళకి వచ్చింది. కచ్ సరిహద్దుల నుండి వచ్చింది. సరిహద్దులో జరిగిన పోరులో మౌళి వీరమరణం పొందాడనీ, అతనిని కన్న భారతభూమి ఎంతో అదృష్టవంతురాలనీ, అతని సేవలు చిరస్మరణీయమనీ, ప్రత్యేక విమానంలో అతని భౌతిక కాయం పంపుతున్నామనీ కమాండర్ ఇన్ చీఫ్ పంపింది.

ఆ టెలిగ్రాం పట్టుకుని అలా గోడకి చేరబడిపోయాను. నా కళ్ళనుండి ధారాపాతంగా నీళ్ళు కారిపోతున్నాయి. గుండెల్లోంచి దుఃఖం కెరటాలుగా వస్తోంది. మౌళి మూర్తి వేయి మూర్తులై జానకీ! మీది ప్రేమరాహిత్యం కాదు. అనుభవ రాహిత్యం అంటున్నట్లుంది. చిత్రం నాకేదుపొస్తోంది. నా వివాహబంధం ముక్కలు అయినా రాని దుఃఖం ఇప్పుడొస్తోంది. ❋